క్లుప్తంగా

భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మాస్టర్‌ప్లాన్

చౌటుప్పల్: భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపకల్పన చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక విజన్‌తో ముందుకు వెళ్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ప్రత్యేకంగా రోడ్లు, డ్రెయినేజీలు, వాటర్‌లైన్‌లు, చెరువు అలుగు కాలువలు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం వంటి పనులు చేపట్టనున్నామని పేర్కొన్నారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల, ఉబ్బు వరమ్మ, కాంశెట్టి శైలజ, సందగళ్ల విజయ, పోలోజు వనజ ఉన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట గ్రామంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, శనివారం ప్రారంభించారు. గ్రామంలోని 40 మంది మహిళలు టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం నరేష్, మొగిలిపాక శంకర్, యాదగిరి, కుండె సిద్దులు, ఆంజనేయులు, మల్లేష్, వాణి పాల్గొన్నారు.

తంగడపల్లిలో క్రికెట్ పోటీలు

చౌటుప్పల్: చౌటుప్పల్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలోని స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పబ్బు రాజుగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉబ్బు వెంకటయ్య, బోయ దేవేందర్, కేత రాజు అచ్చయ్య, బొబ్బిళ్ల మురళి, కాంశెట్టి భాస్కర్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల సతీష్, పోలోజు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి


పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శనివారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మురారిశెట్టి మల్లేశం, నాయకులు తడక హరినాథం, దాచ రమేష్, మురారిశెట్టి శ్రీశైలం, వెంకటేశ్వర్లు, సందీప్ పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు శంకుస్థాపన

భువనగిరి రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుండ్ల నర్సిరెడ్డి కోరారు. భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో శనివారం చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.

నీర్నెములలో అభివృద్ధి పనులు ప్రారంభం

రామన్నపేట: మండలంలోని నీర్నెముల గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్ ప్రారంభించారు. సిరిపురం గ్రామంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను స్థానిక ఎంపీటీసీ బడుగు రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ అంజిరెడ్డి, పీఆర్‌ఏఈ గాలయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రఘునాథపురంలో..

రాజాపేట: మండలంలోని రఘునాథపురం గ్రామంలో శనివారం సీసీరోడ్డు పనులను ఎంపీటీసీ సభ్యుడు బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్ ఉన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని కుమ్మరివాడ చౌరస్తాలో రోడ్డుపక్కన కుండల దుకాణం వద్ద బస్టాండ్ వైపు వెళ్తున్న ఓ ఆటో ఒక్కసారిగా దూసుకురావడంతో బాలరాజు అనే వ్యక్తి కాలు విరిగింది. పోలీసులకు సమాచారం అందడంతో అక్కడకు చేరుకుని ఆటోను స్టేషన్‌కు తరలించారు. ఆటో డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయినట్లు తెలిసింది.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

మోత్కూరు: గుండెపోటుతో తండ్రి మృతి చెందగా కూతురు తలకొరివి పెట్టింది. ఈ ఘటన మోత్కూరు మండలం దాచారంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కమిండ్ల వెంకయ్య (57) గుండెపోటుతో మృతి చెందాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు యాదలక్ష్మి, పల్లవి ఉన్నారు. కుమారులు లేకపోవడంతో కుమార్తె యాదలక్ష్మి తండ్రికి తలకొరివి పెట్టింది.

వృథాగా మారిన వీడియో కాన్ఫరెన్స్ సెట్

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సెట్ ఎనిమిది సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంటుంది. వేల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసినా వాటిని వృథాగా వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వాటిని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.


మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సెట్

పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు తొలగింపు

భువనగిరిటౌన్, యాదగిరిగుట్ట: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో శనివారం జిల్లావ్యాప్తంగా రాజకీయ పార్టీలకు సంబంధించి జెండాలు, వాల్ రైటింగులు, ఫ్లెక్సీలు, కటౌట్ల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లో ఎంపీడీఓల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల జెండాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా యాదగిరిగుట్టలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్ ఆదేశాలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దండు కిరణ్‌కుమార్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న రాజకీయ పార్టీల జెండాలు, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగింపజేశారు.


యాదగిరిగుట్టలో వాల్ పెయింటింగ్ తొలగిస్తున్న సిబ్బంది

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండలం గురుజాల ఎక్స్‌రోడ్డు నుంచి అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయికుంట, చొల్లరామారం వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంతో తుంగతుర్తి 10 సంవత్సరాల వెనుకబడిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు నెలల్లో నియోజకవర్గంలో రూ.13 కోట్లతో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల అధ్యక్షుడు పాలేబోయిన లింగయ్య, పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, పాశం సత్యనారాయణ, జోజి, ఇటికాల చిరంజీవి, వల్లంభట్ల రవీందర్ రావు, గూడెపు పాండు, హనుమంతురావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌తో కక్షిదారులకు ప్రయోజనాలు


చౌటుప్పల్‌లో నిర్వహించిన లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి మహతీవైష్ణవి


రామన్నపేట: మాట్లాడుతున్న సివిల్ జడ్జి ప్రదీప్, పాల్గొన్న అదనపు జడ్జి చందన

చౌటుప్పల్: లోక్‌అదాలత్‌తో కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, సత్వరమే న్యాయం లభిస్తుందని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి అన్నారు. స్థానిక కోర్టులో శనివారం మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. మొత్తం 1621(క్రిమినల్-1615, సివిల్-03, పీఎల్‌సీ-03) కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, బాల్యం వెంకటాచలపతి, తాడూరి పరమేష్, మహిపాల్‌రెడ్డి, పిట్టల భిక్షం, బడుగు శ్రీకాంత్, తడక మోహన్, మక్తాల నర్సింహ, ఖయ్యూం పాల్గొన్నారు.

రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలి

రామన్నపేట: చట్టపరంగా అవకాశం ఉన్న కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవచ్చని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి చందన అన్నారు. శనివారం రామన్నపేట కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా లోక్ అదాలత్‌లో వారు మాట్లాడారు. లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు తగిన చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శోభన్‌బాబు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ మల్లయ్య, జినుకల ప్రభాకర్, నకిరేకంటి మొగులయ్య, బర్ల డేవిడ్, మామిడి వెంకట్‌రెడ్డి, యాదాసు యాదయ్య, కోర్టు సూపరింటెండెంట్‌లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ కమిటీ సాయిదీప్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం

ఆలేరురూరల్: రాజీమార్గమే రాజ మార్గమని ఆలేరు జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి సూర సుమలత అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాలకు సంబంధించిన 1500 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. మొత్తం కౌంపౌండ్ ఫీజుగా రూ.4,28,570 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం పబ్లిక్ ప్రాసిక్యూటర్ పద్మ, ఎస్సై వెంకటశ్రీను, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్, జూనియర్, సీనియర్ అడ్వకేట్లు, అటెండర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రానికి లంచం అడుగుతున్నారని..

- తహసీల్దార్ కార్యాలయంలో బాధితుడి ఆందోళన

సంస్థాన్ నారాయణపురం: తన ప్లాట్ వాస్తవిక (పట్టా, సీలింగ్, అసైన్డ్) ధ్రువీకరణ పత్రం ఇవ్వడానికి తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సంస్థాన్‌నారాయణపురం మండలంలోని వావిళ్లపల్లి గ్రామానికి చెందిన బంటు సైదులు ఆరోపించాడు. ఈమేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేశాడు. సైదులు మాట్లాడుతూ.. తాను నెల్లికంటి బాబు దగ్గర 2007లో సర్వే నంబర్ 436బై2లో 250గజాల స్థలం కొనుగోలు చేసినట్లు తెలిపాడు. గత నెల రిజిస్ట్రేషన్ కోసం చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ప్లాట్ వాస్తవిక ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించినట్లు పేర్కొన్నాడు. ఈ నెల 7 నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని.. రికార్డు దొరకడం లేదన్న సాకు చూపించి.. రూ.30వేలు అడుగుతున్నారని వాపోయాడు. అదేవిధంగా ఎంపీటీసీ సభ్యుడు జంగయ్య మాట్లాడుతూ కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వడానికి సైతం లంచం అడుగుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై తహసీల్దార్ కృష్ణను వివరణ కోరగా.. తాము డబ్బులు అడగడం అవాస్తవమన్నారు. భూమికి సంబంధించి వివరాల కోసం రికార్డులు పరిశీలించాల్సి వస్తుందని తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కుల కోసం కార్యాలయంలో ఎవరైనా డబ్బులు అడిగితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.


అధికారులను నిలదీస్తున్న బాధితుడు సైదులు, ఎంపీటీసీ సభ్యుడు జంగయ్య

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చౌటుప్పల్: ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడంపై ఆ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీపెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ల ధనేష్‌కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అన్నెమోని గోవిందరాజు, రామాలయం అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు గుండ్ల శంకరయ్య, ప్రతినిధులు బొబ్బిళ్ల శ్రీరాములు, మొగుదాల రమేష్, బుట్టి యాదయ్య, చింతల సాయిలు, ఎలమోని శ్రీనివాస్, ఆగయ్య, అన్నెమోని చంద్రయ్య, వెంకటేశం, బొబ్బిళ్ల కాశేశ్వర్, రాజేందర్, శేఖర్, యాట ముత్యాలు, అన్నెమోని రాజేష్, కుమార్, రవి, శంకర్ పాల్గొన్నారు.

పెరిక కులస్తుల హర్షం

రామన్నపేట: పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెరిక కులస్తులు శనివారం రామన్నపేటలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, గోదాసు పృథ్వీరాజ్, బాల్తు నాగయ్య, ముత్తినేని మల్లేశం, ఉగ్గె రాజేష్, గోదాసు శివనారాయణ, కోట నరేందర్, రవి, కానుగంటి మునీశ్వర్, బుర్రి రవిందర్, మహేష్, సతీష్, రాములు, శ్రీనివాస్, నవీన్, సత్యనారాయణ, పరశురాములు, అజయ్, సాయిశ్వర్, సాయి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి


ఉపాధ్యాయులతో పదో తరగతి విద్యార్థినులు

చౌటుప్పల్: విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని ప్రిన్సిపాల్ సరోజమ్మ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బాలికల గురుకులంలో శనివారం పదో తరగతి విద్యార్థినులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు.

కవిత అరెస్టు అమానుషం


భువనగిరి: బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


యాదగిరిగుట్టలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరిలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, నాయకులు కొల్పుల అమరేందర్, ఆంజనేయులు, మల్లయ్య, ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, పడమటి మమత, భగత్, పద్మ, గోపాల్ పాల్గొన్నారు.

కవిత అరెస్టు అప్రజాస్వామికం

ఆలేరురూరల్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు పట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్, వస్పరి శంకరయ్య, కౌన్సిలర్లు నర్సింహులు, దేవదానం, కందుల శ్రీకాంత్, కుండె సంపత్, చింతకింది మురళి, రాంప్రసాద్, బింగి రవి, ఆంజనేయులు, పిలిప్స్, రమన్న, శంకర్, పత్తి వెంకటేష్, రామకృష్ణ, పంతం కృష్ణ, అంజన్‌కుమార్, కవిత, అరుణ, సుజాత, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మాటికీ రాజకీయ కుట్రే..

యాదగిరిగుట్ట: ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం ముమ్మాటికీ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆరోపించారు. కవిత అరెస్టుకు నిరసనగా యాదగిరిగుట్ట ప్రధాన రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటం రాజు, నాయకులు ఆరె యాదగిరిగౌడ్, పల్లెపాటి బాలయ్య, ముక్కెర్ల సతీష్, బీమగాని నర్సింహగౌడ్, పేరబోయిన సత్యనారాయణ, సయ్యద్ బాబా, అంకం నర్సింహ, గంజి సూర్యనారాయణ, కోట వెంకటేష్‌గౌడ్, బండి వాసు తదితరులున్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

మోటకొండూర్: ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎండీ బురాన్, జివిలికపల్లి వెంకటేష్, బొట్ల ప్రశాంత్, నాంపల్లి భాను, రుద్రబోయిన సిద్దు, బీరకాయల రాకేష్, నారి నవీన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా

తుర్కపల్లి: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కాంగ్రెస్, బీజేపీల కుట్రలో భాగమేనని ఎంపీపీ భూక్య సుశీల ఆరోపించారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బీకూనాయక్, ఎంపీటీసీ సభ్యులు గిద్దెక రుణాకర్, తాజా మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, నాయకులు పరమేశ్, భాస్కర్‌నాయక్, బద్దునాయక్, నల్ల శ్రీకాంత్, శ్రీశైలం, రాములు నాయక్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

భూదాన్‌పోచంపల్లి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఈడీలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, గునిగంటి మల్లేశ్, కుడికాల బలరాం, బత్తుల శ్రీశైలంగౌడ్, నోముల మాధవరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కొమ్ము శ్యామ్, చేరాల నర్సింహ, అంకం యాదగిరి, చింతకింది కిరణ్, జినుకల యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎన్నికల అధికారులు ఈ.శంకరయ్య, కె.వెంకటయ్య, రాధాకిషన్‌రావులు శనివారం వెల్లడించారు. ఈనెల 18నుంచి 20వ తేదీ వరకు నామినేషన్ దాఖలు, 21న నామినేషన్ల పరిశీలన, అదే రోజు అభ్యర్థుల జాబితా విడుదల, 22న సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం తుది జాబితా వెల్లడించనున్నారు. 28న పోలింగ్, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. నూతన కమిటీ ఏప్రిల్ 1న బాధ్యతలు స్వీకరిస్తుందన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

భువనగిరి రూరల్: బీజేపీ మండల కార్యవర్గాన్ని శనివారం అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శిగా నాగు వినోద్ కుమార్, మాటూరి అనీల్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బోనాల నర్సింహ, కంతం కిశోర్, కార్యదర్శులుగా చిలివేరు మహేష్, ఎన్నబోయిన మహేష్, తోటకూరి వెంకటేష్, ఓబీసీ మోర్చ అధ్యక్షుడిగా గునుగుంట్ల నరేష్, కిసాన్‌మోర్చ అధ్యక్షుడిగా మణిక్యంరెడ్డిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల బీజేపీ నూతన కమిటీని మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నాగం సత్తిరెడ్డి, ఎరుకుల వాసుదేవ్ గౌడ్, సైరెడ్డి చంద్రారెడ్డి, బండ సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా తవిటి రాంరెడ్డి, కార్యదర్శులుగా బబ్బూరి శివ లింగం, బూడిద నర్సింహ, మహేశ్వరం చక్రపాణి, కోశాధికారిగా రాగటి సురేందర్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడుగా మేడి సాగర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడుగా సూదగాని శ్రీహరి గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడిగా పైళ్ల ప్రశాంత్ ఎన్నికయ్యారు.

సోషల్ మీడియా కోకన్వీనర్‌గా ఉదయ్‌కుమార్

ఆత్మకూరు(ఎం): బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ సోషల్ మీడియా కోకన్వీనర్‌గా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామానికి చెందిన గాడిపెల్లి ఉదయ్‌కుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కొమ్మరాజు, పార్లమెంట్ కన్వీనర్ దండు శ్రీనివాస్ చేతులమీదుగా శనివారం నియామకపత్రం అందుకున్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న సుప్రభాతం, ధ్వజారోహనం, హోమం, 19న శ్రీపద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం ఉంటుందని పేర్కొన్నారు.

విద్యార్థి తండ్రి మృతి

- మనోధైర్యం కల్పించిన ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో ఆత్మకూరు మండలంలోని కప్రాయపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థి కొంగరి అరుణ్‌కుమార్ తండ్రి కొంగరి రాములు(45) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఉపాధ్యాయులు విద్యార్థి ఇంటికి వెళ్లి అతడికి ధైర్యం కల్పించారు. తండ్రి మరణంతో బాధపడకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాల కోసం కృషి చేయాలని తెలిపారు.

నారీ శక్తి, మై భారత్‌పై విద్యార్థులకు అవగాహన

భువనగిరి: భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో శనివారం నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్, నారీ శక్తి, చిరుధాన్యాలు, మై భారత్ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పర్యావరణ వేత్త సురేష్ గుప్తా మాట్లాడుతూ యువత చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ప్రకృతికి దగ్గరగా జీవించాలన్నారు. గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి, మహిళా సాధికారత కేంద్ర జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ హర్ష, నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్‌సింగ్, నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్, ఎస్‌వైకె వాలంటీర్ అంబేద్కర్, కొండా నాయక్ పాల్గొన్నారు.


వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నెహ్రూ యువ కేంద్రం నిర్వాహకులు

అండర్‌పాస్ నిర్మించాలి

భువనగిరి రూరల్: భువనగిరి బైపాస్ రోడ్డు వద్ద గల పెంచికల్‌పహడ్, చందుపట్ల వెళ్లే రోడ్డు పై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. భువనగిరి మండలంలోని బైపాస్ రోడ్డు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచికల్‌పహడ్ మీదుగా భువనగిరి, వలిగొండ, ఆత్మకూర్ మండలాల్లోని వివిధ గ్రామాల ప్రజలు ఈదారి గుండా ప్రయాణిస్తుంటారని, ఇప్పటికే రోడ్డు ప్రమాదంలో 45 మంది చనిపోయి అనేక మంది గాయపడ్డారన్నారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు చిలివేరు ఎల్లయ్య, మాజీ మండల కమిటీ సభ్యుడు వడ్డెబోయిన వెంకటేశం, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య రాజు, కృష్ణ, శ్రవణ్‌కుమార్, అండాలు, మల్లేశ్, నవీన్, మహేష్, అశోక్, లావణ్య పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

గుండాల: మండలంలోని వంగాల గ్రామానికి చెందిన కడారి మల్లయ్యకు మంజూరైన రూ.60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం తన నివాసంలో లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో చిప్పలపల్లి సోమన్న, మల్లేష్ తదితరులున్నారు.

పట్టా భూమి వక్ఫ్ బోర్డు భూమిగా తప్పుడు ప్రచారం

ఆలేరురూరల్: మండలంలోని కొలనుపాక గ్రామంలో సర్వే నంబర్ 1646లో 11.23 ఎకరాలు, 1647లోని 2.15 ఎకరాలు తమ పట్టా భూమిని కావాలనే కొంత మంది వక్ఫ్ బోర్డు భూమిగా చిత్రీకరిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని భూ యజమాని మార్లెళ్ల నర్సింగరావు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడాడు. తమ తాతల కాలం నుంచి భూమిని సేద్యం చేస్తున్నామని పేర్కొన్నాడు. భూమికి సంబంధించిన అన్ని పేపర్లు తమ వద్ద ఉన్నాయని తెలిపాడు.

ఉన్నత ఫలితాలకు కృషి చేయాలి

ఆత్మకూర్(ఎం): పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత ఫలితాల కోసం కృషి చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని కూరెళ్లలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. మండల స్థాయిలో పాఠశాల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.25వేలు, రూ.15వేలు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎస్‌ఎంసీ చైర్మన్ స్వామి పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

భువనగిరి రూరల్: మండలంలోని బొల్లెపల్లి జెడ్పీ హైస్కూల్‌లో శనివారం రావి నారాయణరెడ్డి మనువరాలు రావి ప్రతిభారెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండు నాయక్, రాంబాబు, విజయేందర్‌రెడ్డి, పద్మాలత, స్వామి, శమ్మి, శ్రీనివాసరావు, రాజేశ్వరి, గోదావరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బస్వాపురం, రాయగిరి గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ నాయకుడు చందు క్యాసగల్ల జన్మదినం సందర్భంగా టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. రాయగిరి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

రాజాపేట: మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం మాజీ వార్డు సభ్యుడు బార్క శివ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, అనీల్, మనీ, జానేందర్, రమేష్, రాజు, శ్రవణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ 57 ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలని ఎస్సీ 57 ఉపకులాల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల విష్ణు మాదాసి డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బెదరకోట దుర్గేశ్వర్, లింగం, అశోక్, రమేష్, శ్రీనివాస్, కుమార్ చందు తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

వలిగొండ: మండలంలోని పొద్దటూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభ కనపరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, బాల శంకర్, పాండు, రవీందర్ రెడ్డి, శ్రీనయ్య, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో విద్యార్థులు